


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 311 గురువారం 7-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ**

**- సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే - విద్యార్థులతో ముఖాముఖిలో సీఎం రేవంత్**

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు



విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

**బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు**

**స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి**

**బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి**



**హైదరాబాద్,నవంబర్6:** బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకో కుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఈ ప్రభుత్వం అశాశ్వతం..

# మేమే శాశ్వతం

**వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే**

**ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం**

**కెటిఆర్ ఘాటు హెచ్చరికలు**





**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి**
ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం.. మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లం చుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలుఊడగొడు తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేన ని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుం టున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడి యాతో మాట్లాడారు.

నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్టక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందు కు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగు తుంటే.. కేంద్ర ప్రభు త్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రా క్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగు లేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోం మంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదు ర్కొంటా మని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్య లు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నిం చారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ.11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలి పారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేం దుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచా రని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వ టానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పా రు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికా రంలోకి వచ్చాక విచారణ తప్పదని.. ఉద్యో గాలుఊడటం ఖాయమని హెచ్చరించారు.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

- భారీమెజార్టీతో రెండోసారి గెలుపు
- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన
- నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు




**న్యూయార్క్,నవంబర్6:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెరికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెల్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమోక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యం చూపారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు.

## మామునూరు ఎయిర్‌పోర్టుకు

# ఇక మహర్దశ

**పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా నిర్మాణం**

**అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష**

**హైదరాబాద్,నవంబర్6:** మామునూరుకు ఇక మహర్దశ పట్టనుంది. దీనిని పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. దీంతో ఈ ప్రాంత ప్రజల అవసరాలతో పాటు, పర్యాటకంగా మంచి ఫలితం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్‌లోని మామునూర్ ఎయిర్ పోర్ట్ కోసం భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసి.. మూడేళ్లలో విమానాశ్రయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాత్కాలిక ఏర్పాట్ల కన్నా భవిష్యత్ అవసరాలను దృష్టిలోపెట్టుకొని ఎయిర్ పోర్ట్ నిర్మాణపనులు పూర్తిచేయాలని సూచించారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మామునూర్ ఎయిర్ పోర్ట్‌పై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ 15 రోజులకోసారి పనుల పురోగతిపై తాను సమీక్ష చేస్తానని మంత్రి తెలిపారు. విమానాశ్రయాన్ని నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌ను ఉడాన్ పథకంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలన్నారు. యునెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యిస్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతోపాటు టెక్స్ టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్‌కు వచ్చి ఎయిర్ పోర్ట్ స్థితిగతులను పరిశీలిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**తొలి సమయం, కరీంనగర్. నవంబర్ 06**

బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్,అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు.తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో, చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో,చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగాసేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటికుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగు తుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు.సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్బంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకువివరించి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో టి. విజయ్ కుమార్, తహసీల్దార్ కె. విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీవాణి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## మెడికల్ సీట్ సాధించిన హెూంగార్డ్స్ పిల్లలకు ట్యాబ్‌లను పంపిణీ చేసిన సిపి





**తొలి సమయం, వరంగల్, నవంబర్ 06**

మెడికల్ సీటు సాధించిన హెూంగార్డ్స్ పిల్లలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ట్యాబ్‌లను అందజేసారు. వైద్య విద్యకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో హెూంగార్డ్స్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌కుమార్తె మీనాక్షి నార్కెట్‌పల్లి కామినేని మెడికల్ కళాశాలో కన్వీనర్ కోటాలో సీటు సాధించగా, మరో హెూంగార్డ్ కుమార స్వామి కుమారుడు డేవిడ్‌రాజ్ నల్లగొండలో ప్రభుత్వ మెడికల్ కళాశాలో మెడిసన్ సీటును సాధించాడు. ఈ సందర్బంగా మెడికల్ సీట్లు సాధించిన చిన్నారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించడంతో పాటు, సిబ్బంది పిల్లలను మరింత ప్రోత్సహించడంతో కోసం మెడికల్ సీటు సాధించిన హెూంగార్డ్స్ పిల్లలకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ట్యాబ్‌లను అందజేసారు.

ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పని ఒత్తిళ్ళు ఎన్ని తమ పిల్లల చదువు విషయంలో పోలీస్ సిబ్బంది వెనకంజ వేయడం లేదలని, తమ పిల్లల భవిష్యత్తు కోసం పోలీస్ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని, పోలీస్ సిబ్బంది పిల్లలు మెడిసన్‌తో పాటు ఇతర ఉన్నత విద్యను అభ్యసించడం తనకు సంతోషాన్ని కలిగిస్తోందని. ముఖ్యంగా నేటి తరం విద్యార్థులు సెల్‌ఫోన్లను పక్కకు పెట్టి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో పోలీస్ సంక్షేమాధికారి ఆర్.ఐ సతీష్ పాల్గొన్నారు.

## సోయా పంటను కొనుగోలు చేయండి

### ఆందోళనకు దిగిన రైతులు

**తొలి సమయం, ఆదిలాబాద్,నవంబర్6:** సోయా పంటను కొనుగోలు చేయాలని రైతులు ధర్నా నిర్వహించారు. బేల సబ్ మార్కెట్ యార్డుకు రైతులు సోయాను తీసుకురాగా.. అధికారులు కొనుగోళ్లను నిరాకరించడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని అంతర్రాష్ట్ర రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వారం రోజులుగా మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. బుధవారం కొనుగోళ్లను ప్రారంభించగా తేమ పేరిట మళ్లీ కొనుగోళ్లను నిలిపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు అండగా ఉండాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎలాంటి తేమ శాతం లెక్కించకుండా బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రఘునాథ్‌రావ్, ఎస్సై రాధిక రైతుల సమస్యలను తెలుసుకుని సంబంధిత మార్కెట్ అధికారులు పిలిపించి వారి సమస్యలు పరిష్కరించారు. దీంతో రైతులు ధర్నాను విరమించగా.. మార్కెట్ యార్డులో సోయా కొనుగోళ్లు యథావిధిగా కొనసాగాయి. ఈ ధర్నాలో రైతులు ఆడె శంకర్, సతీష్ పవార్, ప్రమోద్ రెడ్డి, జక్కుల మధుకర్, గుమ్ముల దశరథ్, వినోద్ పాల్గొన్నారు.

## కుల వివక్ష నిర్మూలనకే కుల గణన

### కొండా సురేఖ

**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్6:** రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సర్వే ద్వారా నష్టపోయిన కులాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయా వర్గాలను ఆదుకునేందుకు పనికి వస్తుందని అన్నారు. కొంతకాలంగా కొన్ని కులాలు తీవ్ర వివక్షకు గురవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంతో భాజపాకు ఏం పని అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

## సైబర్ జాగృతి దివస్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్

### సీనియర్ సిటిజన్స్ కు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం





**వరంగల్, నవంబర్ 06**

బుధవారం నాడు సైబర్ జాగృతి దివస్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ సందర్భంగా హనుమకొండ సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సీనియర్ సిటిజన్స్ పై సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న తీరును వారికి వివరించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న అంశాలు ఫేక్ యు ఆర్ ఎల్ స్కాం, డిజిటల్ అరెస్ట్, ఇంప్రెషన్మెంట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ సైబర్ జాబ్ ఫర్ సోషల్ మీడియా ఫ్రాగ్ లాంటి అంశాలపై సీనియర్ సిటిజన్లకు సవివరంగా వివరించారు. అదేవిధంగా 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ జరిగి డబ్బులు కోల్పోయిన ఎడల వెంటనే 1930 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎంత తక్కువ సమయంలో ఫిర్యాదు చేసినట్లయితే అంత ఖచ్చితంగా డబ్బులు తిరిగి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీ లో వలస గిరిజనేతరులకు కులగణన నిలిపి వేయాలి

### ఆదివాసీలు హిందువులు కాదు

### ఏజెన్సీ ప్రాంతంలోఆదివాసులకు మాత్రమే కుల గణన సర్వే జరగాలి

### ఆదివాసినవనిర్మాణ సేన మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్

**తొలి సమయం, నూగురు వెంకటాపురం, నవంబర్ 06**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో షెడ్యూల్డ్ ప్రాంత విచ్చిన్నానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోందని ఆదివాసీ నవనిర్మాణ సేన మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్ ఆరోపించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభ్యుత్వ విశ్రాంతి భవనం యందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని కుంజ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఐదవ షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో షెడ్యూల్ 5(19) ప్రకారం వలస గిరిజనేతరులు చర స్థిరాస్తులు కలిగి ఉండడం చట్టరీత్యా నేరం అన్నారు. షెడ్యూల్డ్ చట్టాల ప్రకారం గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతం లో రాజ్యాంగ బద్దంగా నిషేదించ బడ్డారని మహేష్ అన్నారు. ఇప్పటికి వలస గిరిజనేతరులు వరద ప్రవాహం లా ఏజెన్సీ ప్రాంతం లోకి వలస వచ్చి షెడ్యూల్డ్ చట్టాల విచ్చిన్నానికి పాల్పడుతూ ఉన్నారని అన్నారు. గిరిజన సంపదను కొల్లగొడుతూ ఉన్నారని పేర్కొన్నారు. ఆదివాసీల సమస్కృతీ, సాంప్రదాయల పైన దాడి జరుగుతోందని అన్నారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి భూముల క్రయ విక్రయాలు చేస్తున్నారని అన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో వలస గిరిజనేతరులకు కుల గణన నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి క్రమంలో వలస గిరిజనేతరులను కుల గణన పేరుతో గుర్తిస్తే మరింత అన్యాయం ఆదివాసీలకు జరుగుతుందని అన్నారు. కుల గణనలో ఆదివాసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కోరినారు. స్వతంత్రం వచ్చిన తొలినాల్లో జరిగిన జనాభా లెక్కల్లో ఆదివాసీల కోసం మతం కలామ్ లో 'ట్రైబ్స్ 'అని పొందుపరిచి నట్టు తెలిపారు.ఇదే విషయాన్ని చరిత్ర కారులు, మేధావులు బలపర్చు తున్నట్లు వివరంచారు. ప్రత్యేకమైన ఆచార, సాంప్రదాయాలు కలిగిన ఆదివాసీలు హిందువులు ఎలా అవుతారని ప్రశ్నించారు. దేశంలో ఉన్న పన్నెండు కోట్ల ఆదివాసీలను సవరణ హిందువులు గా బలవంతంగా మార్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఆదివాసీల ఆచార,వ్యవహారాలు వేరు కాబట్టి హిందూ వివాహ చట్టం వీరికి వర్తించదని, ఆదివాసీలను హిందువులు గా పరిగణించ వద్దని దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యనించి నట్లు తెలియజేసారు. ఝార?ండ్ రాష్ట్ర శాసన సభ ఆదివాసీలను హిందువులుగా పరిగణించ రాదని ఏక గ్రీవంగా తీర్మానం చేసినట్లు మహేష్ గుర్తు చేశారు. కుల గణన చేపట్టే అధికారులు అమాయక ఆదివాసీలను బలవంతంగా హిందూ కలామ్ పొందు పర్చొద్దని అన్నారు. వారి మతం ఏంటో వారికే తెలవనప్పుడు వారిని బలవంతంగా హిందువులుగా నెట్టడం నేరం అన్నారు.సర్వే లో ఎక్కడైనా బలవంతంగా హిందువులుగా చూపిస్తే న్యాయయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ముత్తయ్య, సుమన్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన ఇంటింటి సర్వే...



**తొలి సమయం చిగురుమామిడి, నవంబర్ 06**

బుధవారం నాడు చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే తోనే మొదలైన ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రభుత్వ సమగ్ర కుటుంబ సర్వే ద్వారా అర్హులకు సంక్షేమ ఫలితాలు అందించడంలో ఈ సర్వే తోడ్పడుతుందని ఆర్థికంగా రాజకీయంగా కుల గణన ద్వారా ప్రజలందరికీ న్యాయం జరిగేలా ఈ యొక్క సర్వే జరుగుతుంది దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరుతూ ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి సంపత్ ,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి , మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మైపాల్ రెడ్డి, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్ , గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోయిని దుర్గయ్య, గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి కొమురయ్య, గ్రామ మైనార్టీల అధ్యక్షుడు ఎండి కాసిం, గ్రామ ఫీల్డ్ ఆఫీసర్ బోయిని ఆదిమల్లయ్య, ముదిరాజ్ గ్రామ అధ్యక్షుడు గూళ్ల కనకయ్య, కాంగ్రెస్ నాయకులు పిల్లి తిరుపతి, బోయిని వంశీకృష్ణ, సుద్దాల రవీందర్, వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

## నవాబుపేటలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**తొలి సమయం, చిగురుమామిడి, నవంబర్ 06**




కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో ప్రణిధి ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నేడు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సంస్థ సభ్యులు పిల్లి తిరుపతి,బోయిని వంశీకృష్ణ,కుమ్మం నవీన్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ జి దేవి,డాక్టర్ సిహెచ్ దయాకర్ తో పాటు ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొంటారని అన్నారు. డయాబెటిస్, బిపి, షుగర్,గుండె సంంధిత వ్యాధులు,పక్షవాతం, కీళ్లనొప్పులు,తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేస్తామన్నారు.ఈ వైద్య శిబిరం ఉదయం 9.00 లకు ప్రారంభం అవుతుందన్నారు,గ్రామ ప్రజలు,చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లు ఎవరి సొత్తు కాదు

### డి.జే.ఎఫ్ స్టేట్ సెక్రటరీ సీనియర్ జర్నలిస్ట్ సి.హెచ్ విజయ్ కుమార్

**తొలి సమయం, వరంగల్, నవంబర్ 06**



ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల కోసం పనిచేసే పాత్రికేయుల కోసం ప్రభుత్వాలు ప్రెస్‌క్లబ్‌ల ఏర్పాటుకు జాగలు ఇచ్చి ప్రోత్సహించాయి.ప్రభుత్వం ఇచ్చింది పాత్రికేయ లోకం అందరికీ.ఇందులో చిన్నా,పెద్ద ,మీడియాలు,సంఘాలు అనే తారతమ్యం ఉండదు.మరి వరంగల్ ప్రెస్‌క్లబ్‌కి సాటి జర్నలిస్టుల ప్రవేశానికి ఆంక్షలు ఎందుకు? ఒక జర్నలిస్టు న్యూస్ కవరేజీ కోసం వచ్చే సందర్భంలో అవహేళనగా మాట్లాడటం ఎంతవరకు సమంజసం? పైగా మాట్లాడుకుందామని పిలిపించి పోలీసులకు ఫిర్యాదు చేసి అక్రమ కేసులను బనాయించే ఎత్తుగడ వేయడం ఎం యూనియన్ న్మైజం.కేవలం డీజేఎఫ్ ఎదుగుదలను ఓర్వలేక ఎక్కడ తమ ఆధిపత్యం పోతుందనే భయంతో డీజేఎఫ్ సభ్యులను కేసులతో ఇబ్బందిపెట్టే ఎత్తుగడ వేయడం ఆ యూనియన్ నేతల దిగజారుడుతనం.దీన్ని బట్టి చిన్న,మధ్య,యూట్యూబ్,పీడీఎఫ్ పత్రికలతో పాటు ఇతర పాత్రికేయులంతా ఒక్కసారి ఆలోచించాలి.ఇలాంటి నియంతృత్వ ధోరణితో వ్యవహరించే ప్రెస్‌క్లబ్‌ల ఏర్పాటు విషయాన్ని ఒక్కసారి అంతా ప్రశ్నించాలి. కేసులతోనే ఇంకో రకం చర్యలతోనే బెదిరించాలనే ప్రయత్నం చేశారంటేనే ఈ సంఘం ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం, పోలీసులు కూడా ఇలాంటి సిండికేట్ ఆధిపత్య పాత్రికేయ సంఘాల చెప్పుడు మాటలను వినరాదని మనవి.జర్నలిస్టులకు చిన్నా పెద్ద అనే తారతమ్యం లేదు.అక్రిడేషన్లు,మీడియాలు అనే వివక్షత లేదు.ఈ విషయాన్ని అంతా అర్థం చేసుకోవాలని కోరుతూ.ఈ పోరాటంలో పాత్రికేయులంతా కలసి రావాలని పేరుపేరునా కోరారు.

## చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నూతన కన్వీనర్ గా దొడ్డి తాతారావు

### కో కన్వినర్‌గ అయినవోలు పవన్ కుమార్ నియామకం

**తొలి సమయం, చర్ల, నవంబర్ 06**



భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నూతన కన్వీనర్,కో కన్వీనర్ గా దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్ లను నియమించడం పట్ల చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్లు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ కమిటీని ఏర్పాటు చేసి పార్టీ బలోపే తనికి కృషి చేస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని పటిష్ఠ పరిచి కార్యకర్తలను సైనికులుగా తయారు చేస్తామని పార్టీ నాయకులకు కార్యకర్తల కు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా పాటు పడతామని నూతనంగా నియమించబడిన చర్ల పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ తెలియజేశారు మా మీద ఎంతో నమ్మకంతో పార్టీ బాధ్యతలు మాకు అప్పగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానె రామకృష్ణ చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మానుకోట వేదికగా విచిత్రమైన

# కొత్త జర్నలిస్ట్ సంఘాలు..

## ఒకే తానులోని ముక్కలే కొత్త సంఘాలు..

**అవినీతి సంఘాల కొనసాగింపు, వాటి ఎత్తుకడలో భాగంగా ఏర్పడుతున్న కొత్త సంఘాలను నమ్మొద్దు..**

**డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాల కొండ అనిల్ దేశాయ్**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 6:** మానుకోట జిల్లా వేదికగా ఏర్పడుతున్న జర్నలిస్టు సంఘాలపై పలు అనుమానాలకు తావిస్తున్నట్లు డబ్ల్యూ జే ఐ ఉపాధ్యక్షులు న్యాలకొండ అనిల్ దేశాయ్ ఓ ప్రెస్ నోట్ ద్వారా పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.. మానుకోట కేంద్రంగా గత పదేళ్లలో జర్నలిస్టులపై అనేక దాడులు, అక్రమ కేసులు, బెదిరింపులు. జరిగాయి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చారిత్రక నేపథ్యము కలిగిన మానుకోటలోనే విచిత్రంగా అత్యధికంగా ల్యాండ్ గ్రాబింగ్ కూడా జరగడం ఆసక్తిని రేపుతోందని అన్నారు ఇక్కడ జర్నలిస్ట్ ల పై కనిపించని కుట్రలు జరిగినట్లు కూడా డబ్ల్యూ జే ఐ నిర్ధారణలో తేలింది అన్నారు..ఇన్వెస్టిగేషన్ కథనాలు, నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టుల గొంతులు నొక్కేసినప్పుడు జర్నలిస్టుల పక్షాన నిలబడని సంఘాలు గత రెండు మూడు నెలల నుండి మానుకోట జిల్లా కేంద్రంగా ఆయా సంఘాలు సభ్యత్వాల సంఖ్య పెంచుకోవడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ఐరానా పడుతున్నాయని ఎద్దేవా చేశారు.. ఓ గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘం,కుల జర్నలిస్టు సంఘాల ఏర్పాటుకు సహకరించి ఆ సంఘాలను అనుబంధంగా బావిస్తూ బ్యాక్ బోన్ గా నిలిచింది అని ఆరోపించారు..ఇండ్ల స్థలాల పేరుతో గ్రామాలు మండలాల నుండి జనాన్ని జర్నలిస్టు పేరున కూడగట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు, డిజిటల్ మీడియా ఫ్లాట్ ఫామ్ గా వస్తున్న జర్నలిస్టు సంఘాలు, ఆ నాయకుల ఆవిర్భావం ఎక్కడ నుండి వచ్చిందో, వాళ్ళు అంతా ఏ సంఘాలనుండి వచ్చారో గమనించాలని మనివి చేశారు, అక్రిడేషన్ కార్డు ఉంటేనే జర్నలిస్టులుగా పరిగణించే సంఘాలనుండే ఈ డిజిటల్ సంఘాలు ఏర్పడుతున్నాయని గమనించాలన్నారు. అక్రిడేషన్ కార్డు లేకుండా అవినీతిపై కథనాలు రాసే ఇంటలెక్చువల్ జర్నలిస్టులపై రౌడీషీటర్లు దాడులు చేస్తున్నప్పుడు, అక్రమ కేసులతో నోళ్ళు నొక్కేస్తున్నప్పుడు నిద్ర నటించిన సంఘాలు బహురూపాలతో ముందుకు వస్తున్నాయని అన్నారు. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనంతో బురిడీ హామీలతో వస్తున్న సంఘాలు, మిద్యా నాయకుల పట్ల జర్నలిస్టు మిత్రులు సంయమనం పాటిస్తూ.. డబ్ల్యూ జే ఐ ని స్వాగతించాలని పిలుపునిచ్చారు.. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నప్పుడు.. దాడికి గురైన వ్యక్తి జర్నలిస్ట్ అయితే చాలు, సంఘాలకుతీతంగా డబ్ల్యూ జే ఐ కాపాడుకుంటుందని శబదం చేశారు. ఇటీవల ఇల్లందులో జర్నలిస్టుపై రౌడీ షీటర్స్ దాడి జరిగినప్పుడు దుండగులపై కేసు నమోదు చేపించి,బాధిత జర్నలిస్ట్ పక్షాన నిలబడిన ఘనత డబ్ల్యూ జే ఐ కి దక్కిందని అన్నారు,వృత్తి ధర్మాన్ని పాటించే జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జె ఐ)మాత్రమే నిలుస్తోంది అని అన్నారు.. త్వరలో రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఒక రక్షణ కవచంగా ఏర్పడబోతుందని సగర్వంగా చెబుతున్నాను అని అన్నారు..

## భద్రకాళి చెరువు పూడికతీత పనులకు అన్ని చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం, హన్మకొండ, నవంబర్ 06**
భద్రకాళి చెరువు పూడికతీత పనులకు అధికారులు సమన్వయంతో అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలో వివిధ అభివృద్ధి, వాటి పురోగతి కి సంబంధించిన అంశాలపై రెవెన్యూ, సాగునీటిపారుదల, కుడా, మున్సిపల్, జిల్లా పంచాయతీ, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు లో పూడిక తీత పనులను చేపట్టేందుకు అధికారులు సమన్వయంతో అన్నీ చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసిన అనంతరం పూడికతీత పనులు చేపట్టాలన్నారు. చెరువు నీరు బయటకు తీసేటప్పుడు నగరం నుండి వెళ్తున్న మురుగునీటి కాల్వలలో చెత్తచెదారం, ఇతరత్రా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో కల్వర్టు లు ఉన్నచోట్లా ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని తొలగిస్తే ఎక్కడ ఆగకుండా నీరు సాఫీగా వెళ్తుందన్నారు. నగరంలో 382 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భద్రకాళి చెరువులో పూడికతీత చేయకపోవడం వల్ల నీటి సామర్థ్యం తగ్గిందని, వర్షాకాలంలో బొంది వాగు వరద నీరు భద్రకాళి చెరువులో నిలవ ఉండడంతోపాటుగా భూగర్భ జలాలు పెరిగే విధంగా వెంటనే భద్రకాళి చెరువును పూడిక తీయవలసిందిగా నిర్ణయించ మేరకు నీటిపారుదల శాఖ అధికారులు చెరువులో ఉన్న నీటిని తొలగించుటకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కాపువాడ వద్ద నుండి ప్రతిరోజు 500 క్యూసెక్కుల నీటిని వదిలే విధంగా చర్యలు తీసుకుంటూ కాపువాడ నుండి నాగారం వరకు నాలాల వెంబడి ఉన్న గృహాలకు ఎలాంటి హాని కలుగకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని, బల్దియా, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో అధికారుల ద్వారా బృందాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ వరంగల్ నగరం నుండి ఇన్ ఫ్లో ఉందని, హనుమకొండ నగరం నుండి అవుట్ ఫ్లో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో భద్రకాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, పలువురు తహసీల్దార్లు, ఐబీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్పోర్ట్ కల త్వరలోనే సాకారం

**చారిత్రక నేపథ్యం కలిగిన వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో వున్నారు**

**వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య**



**తొలి సమయం, వరంగల్, నవంబర్ 06**
హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరములో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య ,వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారదా గారు వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే తో కలసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చెందుతోందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరం చరిత్రలో నిలిచేలా అభివృద్ధి చెందడం ఖాయమని ఎంపీ స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మాము నూరు ఎయిర్పోర్ట్ కల త్వరలోనే సాకారం కానుందని తెలిపారు. జీఎంఆర్ ఎయిర్పోర్ట్స్ లిమిటెడ్ వరంగల్ విమానాశ్రయం నిర్మాణానికి అంగీకరించిందని, ఈ నిర్మాణానికి మొత్తం 950 ఎకరాల భూమి అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారని, ప్రస్తుతం 696 ఎకరాల భూమి ఏఏఐ పరిధిలో అందుబాటులో ఉందని పేర్కొన్నారు. మరో 253 ఎకరాల భూమి సేకరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఆ పనులు త్వరితగతిన పూర్తి అయితే 3 ఏండ్లలో జిల్లాలో విమాన సర్వీస్ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన ఏడు గ్రామాల మధ్య గుండా నేషనల్ హైవే 163 రోడ్డు నిర్మాణం జరిగిందని దీంతో గ్రామాలు రెండుగా విడిపోవడం జరిగింది. ప్రజలు వివిధ పనుల నిమిత్తం రోడ్డు దాటుతున్న క్రమంలో ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారు. అందుకు సంబంధించి అవసరమైన చోట గ్రామాలకు ఇరువైపులా సర్వీస్ రోడ్డులతో పాటు, గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేదా అండర్ పాస్ లను నిర్మించాలని, హైవేలకు ఆనుకొని ఉన్న గ్రామాలకు సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని నిన్న జరిగిన వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధిలో గౌరవ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కోరడం జరిగిందని వెల్లడించారు.

## బాధితుడికి సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ బి అశోక్



**తొలి సమయం, జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 6 :** జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన గన్నారపు అంజి అనే యువకుడికి చెందిన సెల్ ఫోన్ గత నెల రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. యువకుడి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ బి అశోక్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ జ్యోతి సిఈఎస్ఆర్ పోర్టల్ ద్వారా చాకచక్యంగా ట్రేసింగ్ చేసి సెల్ ఫోన్ ను పట్టుకున్నారు. కాగా బుధవారం ఎస్ఐ బి అశోక్ బాధిత యువకుడికి సెల్ ఫోన్ ను అప్పగించి కానిస్టేబుల్ జ్యోతిని అభినందించారు.

## చిన్నారి కొడారి రేణుకను ఆశీర్వదించిన మోరే రవీందర్ రెడ్డి



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 6 :** మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ అమ్మ గార్డెన్ లో కొడారి సరిత-శ్రీనివాస్ దంపతుల కుమార్తె కొడారి రేణుక వస్త్ర, ఫల, పుష్పాలంకరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు హాజరై చిన్నారి రేణుకను ఆశీర్వదించి..నిండు నూరేళ్లు..సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు అరికాంతపు కృష్ణారెడ్డి, బోయిని తిరుపతి, రాస బిక్షపతి, యాదవ సంఘం నాయకులు భాషిక కుమారస్వామి, బండారి మల్లేష్ యాదవ్తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు

# కళ్యాణ లక్ష్మి వరం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



చెక్కు అందుకుంటున్న పేదింటి ఆడ పడుచు

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 6 :** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరమని, నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆడపడుచులకు వారి తల్లిదండ్రులు ఉత్సాహంతో పెళ్లిళ్లు చేయడానికి ఈ పథకాలు ఉపయోగపడతాయని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వమని, నిరుపేద ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు పోతుందని, అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం గ్రామాలలో పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని, అదేవిధంగా దేశ సంపదను సృష్టించే బడుగు బలహీన వర్గాల ప్రజలు, ఆ సంపదను అనుభవించ లేకపోతున్నారని భావించి, వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టి దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిలవనుందన్నారు. అసత్య ప్రచారాలతో..నిత్యం అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతున్న బిజెపి, బీఆర్ఎస్ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, పోలినేని లింగారావు, తక్కల్లపల్లి రాజు, ఏలేటి శివారెడ్డి, కొమురోజు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్‌లో మరో సౌకర్యం

## రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్

న్యూఢిల్లీ,నవంబర్: వాట్సాప్ యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని ఎప్పటికప్పుడు వారికి మెరుగైన ఫీచర్లు అందించడం జరుగుతోంది. అలాగే భద్రత పరంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ఎ÷-లాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది.

దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం. వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే పలు ఆప్షన్లు దర్శనమిస్తాయి. దాన్ని క్లిక్ చేయగానే ఒక పాపప్ ఓపెన్ అవుతుంది. అందులో క్లిక్ చేసి రివర్స్ ఇమేజ్ సెర్చ్‌ను మొదలుపెట్టొచ్చు. అయితే ఇలా వెబ్ సెర్చ్ కోసం గూగుల్‌కు పంపే ఫొటోలు గోప్యంగా ఉంటాయని, మెటాతో షేర్ అవ్వవంటూ వాబీటా ఇన్ఫో స్పష్టం చేసింది. ఇక ఇమేజ్ గురించి సెర్చ్ చేయగానే దానికి సంబంధించిన మూలం, ఆ ఫొటో ఎక్కడినుంచి వచ్చింది, ఆన్‌లైన్‌లో ఈ ఫొటో వినియోగించిన ఇతర సందర్భాలు.. ఇలా అన్నీ కనిపిస్తాయి. అంతేకాదు ఆ ఫొటోను ఎడిట్ చేశారా, తప్పుదారి పట్టించేలా మార్చాలా అనే విషయాన్ని కూడా తెలుసుకోవచ్చు. కచ్చితత్వాన్ని అంచనావేయడం సులభతరం కానుంది. మొదటి బీటా యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి రానుందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. సంబంధిత ఫొటోను పోస్ట్ చేసింది. రానున్న వారాల్లో ఇది అందరికీ అందుబాటులోకి రానుందని వెల్లడించింది.

